## క్లుప్తంగా

### తుఫాన్ బాధితులకు సరుకుల పంపిణీ

యద్దనపూడి: మిచాంగ్ తుఫాన్ వల్ల దెబ్బతిన్న బాధితులకు ప్రభుత్వ తక్షణసాయం కింద నిత్యావసరాలను అందజేశారు. 25 కిలోల బియ్యం, కందిపప్పు, పంచదార, కూరగాయలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ సురేష్‌బాబు, తహసీల్దారు రవికుమార్, డిప్యూటీ తహసీల్దారు విష్ణు, సూపరింటెండెంట్ భాస్కర్‌రావు అందజేశారు.

### చిల్లచెట్లను తొలగించండి

జె.పంగులూరు: స్థానిక మార్కెట్ యార్డులో పెరిగిన చిల్లచెట్లను వెంటనే తొలగించాలని అద్దంకి మార్కెట్ యార్డు చైర్మన్ జజ్జర ఈశ్వరమ్మ ఆనందరావు అన్నారు. మండల పరిధిలోని పంగులూరు మార్కెట్ యార్డును బుధవారం అద్దంకి మార్కెట్ యార్డు చైర్మన్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ యార్డులోని చిల్లచెట్లను వెంటనే తొలగించి, గ్రావెల్ తోలించాలని అక్కడి గుమాస్తాకు తెలియజేశారు. అనంతరం మార్కెట్ యార్డులోని పలురికార్డును పరిశీలించారు. స్వయంపు హనుమంతురావు, సుపర్‌వైజర్ సురేష్, యూడీసీ సుబ్రహ్మణ్యం, డైరెక్టర్ కొలకలూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

యద్దనపూడి: తుఫాన్ ప్రభావంతో విస్తారంగా వర్షాలు పడిన నేపథ్యంలో రైతులు పంటపొలాల్లో నిలిచిన నీటిని కాల్వల ద్వారా బయటకు పంపించాలని పర్చూరు ఏడీఏ మండల ప్రత్యేకాధికారి మోహన్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని పూనూరు, యద్దనపూడి, గన్నవరం, జాగర్లమూడి, తనుబొద్దివారిపాలెం గ్రామాల్లోని పొలాలను పరిశీలించారు. పొగాకు 1330 హెక్టార్లు, శనగ 2275 హెక్టార్లు, మిర్చి 2500 ఎకరాలు తీవ్రంగా నష్టం వాటిల్లిందన్నారు. వ్యవసాయాధికారి చల్లగుండ్ల ఆదినారాయణ, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

### హామీలన్నీ అమలు చేసిన సీఎం జగన్

బల్లికురవ: ప్రజాసంకల్పయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని బాపట్ల జిల్లా రైతు, మండల పార్టీ అధ్యక్షుడు చింతల పేరయ్య అన్నారు. బుధవారం వైదన గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణతోపాటు డిస్‌ప్లే బోర్డులు వైఏపీ నీడ్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పేరయ్య మాట్లాడుతూ అర్హులందరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత జగన్‌దేనన్నారు. ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, జేసీఎస్ అధ్యక్షుడు టి.నరేష్ సర్పంచ్ మేడా జయలక్ష్మీ, ఎంపీటీసీ నక్కా పార్వతి, ఈవోఆర్డీ సుమతి, స్థానిక నేతలు చింతల శ్రీనివాసరావు, మేడా శివదుర్గా, బొమ్మిశెట్టి బ్రహ్మయ్య, గాలం అంజయ్య పాల్గొన్నారు.

### బీఎస్పీలో చేరిన ఏపీఎస్పీడీసీఎల్ మాజీ డైరెక్టర్

చీరాల రూరల్: ఏపీఎస్పీడీసీఎల్ మాజీ డైరెక్టర్ పచ్చవ కళాధరరావు బుధవారం బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు బక్కా పరంజ్యోతి ఆధ్వర్యంలో చీరాల ఐక్యనగర్‌లోని పార్టీ కార్యాలయంలో చేరారు. పార్టీలో చేరిన ఆయనకు పార్టీ అధ్యక్షుడు పరంజ్యోతి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పరంజ్యోతి మాట్లాడారు. కళాధరరావు ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్లో చీఫ్ ఇంజినీరుగా పనిచేశారని పదవీ విరమణ అనంతరం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సిద్ధాంతానికి అనుగుణంగా నడుస్తున్న బీఎస్పీ పార్టీలో పనిచేసేందుకు ముందుకు వచ్చారని ఇది మంచి పరిణామమని ఆయనను అభినందించారు. నాయకులు భగత్‌సింగ్, కాటి మార్క్, బాజీ షరీఫ్, పుల్లయ్య, చంటి, సుబ్బారావు, కలామ్, చిరంజీవి, దానియేలు, తదితరులు పాల్గొన్నారు.


కారంచేడు–చీరాల రోడ్డులో వేటపాలెం స్ట్రయిట్‌కట్ వద్ద గుర్రపు డెక్క తొలగింపును పరిశీలిస్తున్న ఆమంచి కృష్ణమోహన్


చందలూరులో మిర్చి తోటలను పరిశీలిస్తున్న కృష్ణచైతన్య


అద్దంకి: మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న చైతన్య


రాజగారిపాలెం వద్ద అధికారులతో మాట్లాడుతున్న ఆమంచి

# బాధితులకు కొండంత అండ

- తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో నేతలు, అధికారుల పర్యటన
- పంట నష్టం అంచనా
- సహాయక చర్యలు ముమ్మరం


పర్చూరు: సరుకులు అందిస్తున్న ఆమంచి కృష్ణమోహన్


ఉధృతంగా ప్రవహిస్తున్న ఈపురుపాలెం స్ట్రయిట్‌కట్ కాలువ


అద్దంకి:పొలాల్లో నిలిచిన వర్షపు నీరు


కారంచేడు: నీట మునిగిన సుమారు 4వేల ఎకరాల పంట భూములు


పడిపోయిన పండిన వరి పంట (సంతమాగులూరు)


కోటపాడులో వర్షం నీటిని బయటకు పంపుతున్న అధికారులు


చీరాల టౌన్: భోజనం అందిస్తున్న పార్టీ నాయకులు

పర్చూరు (చినగంజాం): తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామని పర్చూరు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. బుధవారం పర్చూరులోని పలు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. నిండుగా ప్రవహిస్తున్న వాగులు, జయంతి కాలనీలో ముంపు ప్రాంతన్ని పరిశీలించారు. వారికి భోజనాలు సమకూర్చి సరుకులను అందించారు. అంబేడ్కర్ నగర్‌లో ఇళ్ళు కూలిపోయిన వారితో మాట్లాడారు. రూ. 10 వేల చొప్పున నష్టపరిహారంను అందించారు. డీఎంహెచ్ఓ, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ విజయమ్మ, తహసీల్దారు సంధ్యశ్రీ, ఎంపీడీఓ ప్రద్యుమ్నకుమార్, ఎంఈఓ వెంకట్రామయ్య, ఏఓ రామ్మోహన్‌రెడ్డి, ఈఓపీఆర్డీ గౌస్, ఆర్ఐ ప్రేమ్‌కుమార్, కోట శ్రీనివాసరావు, ముప్పాళ్ళ రాఘవయ్య, రమేష్, హేమంత్, శ్రీనివాసరావు, జంగా అనీల్, ఖాలేషా, చిన్నీ, కూరాకుల ఇస్సాక్, బండి రాంబాబులు పాల్గొన్నారు.

తుఫాను ప్రభావంతో ఇళ్ళు నీట మునిగి పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న బాధితులకు బుధవారం జేసీ సీహెచ్ శ్రీధర్, మండల ప్రత్యేక అధికారి విజయమ్మలు నగదు, నిత్యావసరాలు పంపిణీ చేశారు. నాగులపాలెంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ సంధ్యశ్రీ, ఎంపీడీఓ ప్రద్యుమ్నకుమార్ పాల్గొన్నారు.

ఉప్పుటూరు చుట్టూ వరద నీరు చేరడంతో వీరన్నపాలెంకు రాకపోకలు పూర్తిగా నిలచిపోయాయి. తహసీల్దారు కార్యాలయం చుట్టూ నీరు చేరడంతో సిబ్బంది ఇబ్బంది పడ్డారు. వాగులు పొంగి పొర్లుతున్నాయి.

మార్టూరు: ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ అన్నారు రాజుగారిపాలెంలో పర్యటించిన ఆయన స్థానిక ప్రజలు, రైతులతో మాట్లాడారు. పంటలు దెబ్బతిన్న రైతుల సమస్యలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ దృష్టికి తీసుకెళ్ళి నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తానన్నారు. మార్టూరు–రాజుగారిపాలెం గ్రామాల మధ్య రోడ్డు గండి పడి రాకపోకలు ఆగడంతో అధికారులతో సమీక్షించారు. ఆర్‌అండ్‌బీ డీఈ నరసింహారావు, సర్పంచ్ ఉప్పలపాటి తిరుపతిరాజు, ఎంపీటీసీ శ్రీనివాసరాజు, మార్టూరు నాయకులు జి. రవిచంద్, కాకోలు వెంకటేశ్వర్లు, యూ అనిల్, గడ్డం మస్తాన్‌వలి పాల్గొన్నారు.

మార్టూరు సబ్‌డివిజన్ ఏడీఏ కేవీ శ్రీనివాసరావుతో కలిసి ఏఓ కిరణ్‌కుమార్ పంటలను పరిశీలించారు. రాజుపాలెం, ఇసుకదర్శి, కోనంకి గ్రామాల్లోని పంటలను ఆయన రైతులతో మాట్లాడారు.

అద్దంకి: మండలంలో వరి 1000 ఎకరాలు, 1800 ఎకరాల్లో మొక్కజొన్న, 750 ఎకరాల్లో పప్పు శనగ, మిరప పంటలకు నష్టం వాటిల్లింది. వర్షాల ధాటికి గుండ్లకమ్మ నిండింది. నల్లవాగు, భవనాశి వాగు, ద్వార్నపువాగులతోపాటు మరి కొన్ని వాగులు నిండుగా పారుతున్నాయి. గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య బుధవారం పరిశీలించారు. వ్యవసాయాధికారులతో పంట నష్టం వివరాల గురించి మాట్లాడారు.

రైతులను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. బుధవారం అద్దంకి మండలంలోని ధర్మవరం, చిన్నకొత్తపల్లి, శంఖవరప్పాడు, తదితర గ్రామాల్లోని మొక్కజొన్న వరి, తదితర పంటను పరిశీలించారు.

సంతమాగులూరు (అద్దంకి): సంతమాగులూరు మండలంలో 468ఎకరాల్లో వరి, 142 ఎకరాల్లో మినుము, 235 ఎకరాల్లో మొక్కజొన్న, 1144 ఎకరాల్లో పప్పు శనగ, 63ఎకరాల్లో కంది పంటలకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయాధికారులు నివేదికలు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపారు.

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని పమిడిపాడు పంచాయితీ పరిధిలోగల కనగాలవారిపాలెం సమీపంలో నీటితో మునిగిన మిర్చి, పొగాకు పైర్లను కృష్ణ చైతన్య పరిశీలించారు. ఎంపీడీవో సురేష్‌బాబు, ఏవో శ్రీనివాసరావు, మండల కన్వీనర్ రావి శ్రీధర్, రైతు భరోసా కేంద్రం సిబ్బంది ఉన్నారు.

**చర్యలు చేపట్టాలి**

కారంచేడు: కృష్ణ కాలువ సెంటర్‌లోని యానాది కాలనీ వైపు కట్ట తెగడానికి సిద్ధంగా ఉందని సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని బాపట్ల జాయింట్ కలెక్టర్ చామకూరి శ్రీధర్ అధికారులను ఆదేశించారు. బుధవారం చీరాల ఆర్డీఓ సరోజని, మండల ప్రత్యేక అధికారి కేవీ రామారావుజరిగిన నష్టాన్ని, నివారణకు తీసుకుంటున్న చర్యలను చర్యలను ఆయనకు వివరించారు. కారంచేడు నుంచి స్వర్ణకు వెళ్ళు రహదారిని వరద నీరు పూర్తిగా ముంచి వేసింది. ఎగువన మొండి కాలువకు పడిన గండి వలనే దిగువన ఉన్న పోలాలు, కొమ్మమూరు కాలవకు వరద నీరు పోటెత్తుతోందని రైతులు జేసీ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన జేసీ గ్రానైట్ డస్ట్‌తో కూడిన సంచులను సుమారు 10 వేల వరకు వెంటనే తెప్పించి కట్ట తెగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. మొండి కాలువ తెగడం వలన దిగువన ఉన్న సుమారు 4000 ఎకరాలు నీట మునిగడంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాలువ కట్టలు తెగిన ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు వెంటనే ఏర్పాటు చేయాలని ఎస్ఐ శ్రీనివాసరావును ఆదేశించారు. తహసీల్దారు ఎస్. వెంకటరత్నం, ఈఓపీఆర్డీ రమేష్ బాబు పాల్గొన్నారు.

తుఫాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ జగనన్న ప్రభుత్వం అండగా ఉంటుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. కారంచేడు దొంగతూముల వద్ద నుంచి రొంపేరు రెండు పాయలుగా చీలి ప్రవహిస్తోంది. కుడి కాలువ వేటపాలెం స్ట్రయిట్ కట్‌గాను, ఎడమ కాలువ ఈపురుపాలెం స్ట్రయిట్‌కట్‌గా పిలుస్తారు. ఈ రెండు కాలువల్లో వరద నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న గుర్రపుడెక్క, నాచు, తూటులను యుద్ధప్రాతిపదికలను తొలగించేలా ఆయన చర్యలు తీసుకున్నారు. ప్రత్యేక అధికారి కేవీ రామారావు, తహసీల్దారు ఎస్. వెంకటరత్నం, మండల స్థాయి అధికారులతో సమీక్షించారు.

కాలువలు, వాగులు పొంగి పొర్లుతున్నాయి. కారంచేడుతో పాటు, కుంకలమర్రు, స్వర్ణ గ్రామాలు నీటిమయమయ్యాయి. స్వర్ణ గ్రామానికి రాకపోకలు కూడా బంద్ అయ్యాయి. కారంచేడు–పర్చూరు గ్రామాల మధ్యన ప్రవహించే మొండి కాలువకు గండి పడింది. దీంతో ఎగువ ప్రాంత వరదలు కారంచేడుపై పడ్డాయి. పొలాలు పూర్తిగా మునిగిపోయాయి. సాగు, తాగునీటి ప్రధాన వనరుగా ఉన్న కొమ్మమూరు కాలువ మండలంలోని స్వర్ణ దొంగతూముల వద్ద గండి పడింది. దీంతో ఆ గ్రామానికి వరదలు ముంచెత్తాయి. గ్రామానికి రావడానికి ఒక్క కారంచేడు రోడ్డు, చీరాల రోడ్డు, ఇంకొల్లు రోడ్డు, దగ్గుబాడు రోడ్లు నీటిమయంగా మారాయి. దీంతో నాలువ వైపుల నుండి గ్రామానికి కమ్యూనికేషన్ ఆగిపోయింది. అధికారులు వెళ్ళడానికి కూడా వీలు లేకుండా పోయింది.

స్వర్ణ(కారంచేడు): గ్రామంలో పునరావాసకేంద్రంను ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. పీహెచ్‌సీ ప్రాంతంలోను, ఎస్టీ (యానాది కాలనీ)లోను ఉన్న సుమారు 100 కుటుంబాలకు పైగా ఉన్న వారిని అక్కడకు చేర్చారు. వీరికి ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు 150 మందికి టిఫిన్, ఆహార ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం ఒక్కో కుటుంబానికి రూ. 25 కేజీల బియ్యంతో పాటు, ఒక్కో కుటుంబానికి రూ. 1000 సహాయం అందించారు. సర్పంచ్ మోటాని మధుసూధనరావు, పులకాణం రంగనాయకులు, పాపారావు, రామాంజనేయులు, ఎం. సుబ్బారావు, కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బల్లికురవ: తుఫాన్ సహాయక చర్యల్లో బుధవారం అధికారులు, స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు, నిమగ్నమయ్యారు. కొప్పరపాడు నుంచి కొత్తూరు వెళ్లే రోడ్డుపైకి భారీ వృక్షాలు పడటంతో మంగళవారం నుంచి రాకపోకలు స్తంభించాయి. ఈవోపీఆర్డీ సుమతి, సెక్రటరీ కేవీ అనిల్ కుమార్, కూలీలను ఏర్పాటు చేసి చెట్లనులగించే పనులు చేపట్టారు. అంబడిపూడి నాయకుడు పీపిభాగంలో అడ్డుగా నిలిచిన తాటి, కొబ్బరి మొద్దులను తూటి కాడలను తొలగించారు.

చీరాల టౌన్: పంటలు మునిగిన అన్నదాతలు, ఇళ్లు కూలిన బాధితులు, పశువులు చనిపోయిన వారి వివరాలు 24 గంటల్లోగా తెలపాలని తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు సూచించారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ, పట్టణ రెవెన్యూ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. అలసత్వం వహించిన వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవన్నారు.డిప్యూటీ తహసీల్దార్ పి.సురేష్ కుమార్, పట్టణ, రూరల్ మండలం ఆర్ఐలు డి.అర్జున్, శేఖర్, వీఆర్వోలున్నారు.

ఎడతెరిపి లేకుండా మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఈపూరుపాలెం స్ట్రయిట్‌కట్ కాలువ ఉధృతంగా మారింది. స్ట్రయిట్‌కట్ వెంబడి ఉన్న గ్రామాల ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు.

వేటపాలెం: బాధితులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున అండగా నాయకులు చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, నియోజవర్గ ఇన్‌చార్జి కరణం వెంక టేష్ ఆదేశాల మేరకు తుఫాన్ కారణంలో ఇబ్బందులు పడుతున్న యానాదులు 500 మందికి బుధవారం అన్నదానం చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జైసన్ బాబు, పులి వెంకటేశ్వర్లు, రామన్న పేట సర్పంచ్ కందేటి రమణ, మాజీ సర్పంచ్‌లు లేళ్ల శ్రీధర్, కట్టా గంగయ్య, జార్జి శ్యామేలు, అందె కృష్ణ, జిడుగు మస్తాన్, బండ్ల చంద్రబాబు పాల్గొన్నారు.

జె.పంగులూరు: అలవలపాడు, తూర్పు కొప్పెరపాడు, తూర్పు తక్కెళ్ళపాడు, చందలూరు గ్రామాల్లో దెబ్బతిన్న మిర్చి, వరి, పొగాకు, మొక్కజొన్న పంటలను బుధవారం కృష్ణచైతన్య అధికారులతో కలిసి పర్యటించారు. రైతుల ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో తుఫాను కారణంగా పంటలు బాగా దెబ్బతిన్నాయని, లక్షలాది రూపాయలు పెట్టుబడులుగా పెట్టిన రైతాంగం నష్టపోతున్నారన్నారు. దేశానికి వెన్నుముకైన రైతాంగం నష్టపోకూడదని, రైతాంగానికి జగనన్న ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.

తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు పొలాల్లో వర్షపు నీరు నిలబడి ఉందని, ఈ నీటిని త్వరిత గతిన తొలగించకపోతే పంటలు దెబ్బతింటాయని మండల ప్రత్యేకాధికారి ఆర్. రాజేష్ కుమార్ అన్నారు. వర్షపు నీటిని రైతాంగం బయటికి వెళ్లగొట్టాలన్నారు. తహసీల్దార్ ఐ. పద్మావతి, ఎంపీడీఓ రామంజనేయులు, కన్వీనర్, మండల ఉపాధ్యక్షులు యర్రం శ్రీనివాసరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిణి వెంకటసుబ్బారావు, ఏపీఓ సంతోషం, కోటపాడు మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కారంచేడు వద్ద మొండి కాలువ తెగడంతో స్వర్ణ రోడ్డులో ప్రవహిస్తున్న వరద నీరు


అద్దంకి:నిండుగా పారుతున్న గుండ్లకమ్మ నది


కారంచేడులో కొమ్మమూరుకు పడిన గండిని పరిశీలిస్తున్న ఆర్డీఓ, స్పెషల్ అధికారులు


ఉప్పటూరు వద్ద నిలచిన వరద నీరు


అంబడిపూడి వద్ద వాగుకు అడ్డుగా ఉన్న మొద్దు తొలగిస్తున్న వైఎస్సార్‌సీపీ నేత, యువకులు


బోల్లాపల్లిలో పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు


కారంచేడు-కుంకలమర్రు రోడ్డులో వంతెనకు ఆనుకొని ప్రవహిస్తున్న వరద నీరు


కారంచేడు వద్ద సహాయక చర్యలపై రైతులు, అధికారులతో మాట్లాడుతున్న జేసీ శ్రీధర్


చీరాల: రెవెన్యూ సిబ్బందికి సూచనలిస్తున్న తహసీల్దార్ ప్రభాకరరావు


స్వర్ణలో వరద బాధితులకు బియ్యం, ఆర్థిక సహాయం అందిస్తున్న ఎంపీపీ వాసుబాబు

# నవ సమాజ నిర్మాత అంబేడ్కర్


అద్దంకి: అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న చైతన్య


చీరాల: న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో వాళులర్పిస్తున్న న్యాయవాదులు


చీరాల: అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే కరణం, ఎమ్మెల్సీ పోతుల, నాయకులు

- ఘనంగా అంబేడ్కర్ వర్ధంతి

చీరాల: పీడిత వర్గాల అభ్యున్నతితో పాటు నవ సమాజ స్థాపనకు, గొప్ప రాజ్యాంగాన్ని నిర్మించిన మహోన్నతుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. అంబేడ్కర్ వర్ధంతి పురస్కరించుకుని పట్టణంలోని అంబేడ్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే కరణం మాట్లాడుతూ అంబేడ్కర్ కేవలం ఎస్టీ, ఎస్సీల సంక్షేమం కోసమే రాజ్యాంగం రాయలేదని, పీడిత జాతులు, అణగారిన, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం రాసిన రాజ్యాంగం చూసి దేశం మొత్తం గర్విస్తోందన్నారు. మున్సిపాలిటీలో నూతనంగా కొనుగోలు చేసిన ట్రాక్టర్‌ను ప్రారంభించారు. ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ అంబేడ్కర్ అడుగుజాడల్లో పయనించాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బి.జాసన్‌బాబు, కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసరావు, కొండ్రుబాబ్జి, గుంటూరు మాధవరావు, కౌన్సిలర్లు కీర్తి వెంకటరావు, బి.అనీల్, ఉల్లిపాయల సుబ్బయ్య, డీఈ ఐసయ్య, కబీర్, పులి వెంకటేశ్వర్లు, సుభాని, వాసిమళ్ల బ్రదర్స్, బుల్లిబాబు, ఆదినారాయణ, మోహనరావు ఉన్నారు.

అద్దంకి: మహనీయుడు అంబేడ్కర్ చూపిన బాటలో నడుద్దామని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. బంగ్లా రోడ్‌లోని విగ్రహానికి నివాళి అర్పించారు. జ్యోతి హనుమంతరావు, కాకాని రాధాకృష్ణమూర్తి, దేశు పద్మేశ్, సందిరెడ్డి రమేష్, పూనూరి నరేంద్ర, బాలు, గోపు శ్రీనివాసరావు, జ్యోతి చంద్రమౌళి పాల్గొన్నారు.

చీరాల టౌన్: తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు తన కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన మహానేత అన్నారు. డీటీ సురేష్, ఆర్ఐలు అర్జున్, శేఖర్, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

చీరాల రూరల్: పట్టణంలోని పలు రాజకీయ పార్టీల నేతలు, దళిత, ప్రజా సంఘాలు అంబేడ్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించాయి. ఆయన ఆశయాలను కొనసాగిస్తామంటూ నినాదాలు చేశారు.

**న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో...**

చీరాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిత్రపటానికి నివాళులర్పించారు. తన మేధో శక్తితో ప్రపంచంలోని అన్ని రాజ్యాంగాలను క్రోడీకరించి మనదేశ రాజ్యాంగాన్ని రచించారని చెప్పారు. ఆయన మేధో శక్తిని గ్రహించి ప్రపంచ మేధావిగా గుర్తించారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య భారత దేశానికి మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా తన సేవలను అందించారని గుర్తు చేశారు. గౌరవ రమేష్ బాబు న్యాయవాదులు పాల్గొన్నారు.

**జాతుల హక్కులు ఏర్పరచిన నేత**

కారంచేడు రైల్వేగేటు సెంటర్లో నిర్వహించారు. ముందుగా విగ్రహానికి పూలమాలలు వేశారు. జాతులకు హక్కులు ఏర్పరచి వారి స్థితిగతులను మార్చిన మహానేత అని కొనియాడారు. నిమ్న కులాలకు ఓటు హక్కు కల్పించారన్నారు. గొర్రెపాటి రవికుమార్, ఎస్.ఎన్. భగత్ సింగ్, దుడ్డు భాస్కరరావు, షేక్ బాజీ షరిఫ్, కాటి మార్క్, పుల్లయ్య, కలామ్, మహేంద్ర, వంశి, టి. వెంకటస్వామి పాల్గొన్నారు.

వేటపాలెం: అంబేడ్కర్ ఆశయాలు కొనసాగిద్దామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో విగ్రహానికి పూల మాలలు వేశారు. మల్లెల బల్లిబాబు, అవ్వారు ఆదినారాయణమూర్తి, అవ్వరు మోహన్‌రావు, దమర్ల ప్రకాష్‌బాబు, బండ్ల తిరమలాదేవి పాల్గొన్నారు. అలాగే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై జి. సురేష్ నివాళులర్పించారు.

చినగంజాం: స్థానిక అంబేడ్కర్ నగర్‌లో మండల ఎస్సీ సెల్ కన్వీనర్ పాదర్తి ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

అద్దంకి రూరల్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీస్ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతి రమేష్‌బాబు స్థానిక బంగ్లారోడ్‌లో నివాళులర్పించారు. విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసరావు, జజ్జర ఆనందరావు, వి. నాగేశ్వరరావు, కట్టా నాగేశ్వరరావు, అంకం నాగరాజు, చెన్నుపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే మాలమహానాడు అద్దంకి నియోజకవర్గ అధ్యక్షుడు అంకం కిరణ్‌కుమార్ మాట్లాడారు. బుచ్చిబాబు, యర్రమోతు నాగయ్య, ఎం. శాంసన్, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, రాజశేఖర్, అంకమ్మరావు, హనుమంతరావు, పూర్ణ రామారావు, రాజు, అర్జున్, హరికృష్ణ, వీరు, శ్రీను, అశోక్, అంజయ్య పాల్గొన్నారు.

సంతమాగులూరు (అద్దంకి రూరల్): మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. మండలపరిషత్ అధ్యక్షుడు ఎనుబర్ల యల్లమంద, ప్రత్యేకాధికారి రాజేష్, ఎంపీడీఓ ఎన్. శివరామప్రసాద్, తహసీల్దార్ టి. ప్రశాంతి సిబ్బంది పాల్గొన్నారు.

బల్లికురవ: బీఆర్ అంబేడ్కర్ అందించిన సేవలు చిరస్మరణీయమని బాపట్ల జిల్లా రైతు, మండల పార్టీ అధ్యక్షుడు చింతల పేరయ్య అన్నారు. బస్థానిక పరిషత్ కార్యాలయంలో నివాళులర్పించారు. ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఎంపీడీవో బ్రహ్మయ్య పాల్గొన్నారు.


వేటపాలెంలో పూల మాల వేస్తున్న ఎమ్మెల్సీ పోతుల సునీత


అద్దంకి: విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు


చీరాల: అంబేద్కర్‌కు శ్రద్ధాంజలి ఘటిస్తున్న తహసీల్దార్ ప్రభాకరరావు, రెవెన్యూ ఉద్యోగులు


బల్లికురవలో నివాళులర్పిస్తున్న పేరయ్య, ఎంపీపీ